www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -174 బుధవారం 04 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545



- రేవంత్ రెడ్డి హామీ
- తక్షణ సాయంగా 2వేల కోట్లు ఇవ్వండి
- వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించండి
- కేంద్రాన్ని మరోమారు కోరిన సిఎం రేవంత్
- మహబూబాబాద్ వరద ప్రాంతాల్లో పర్యటన
- వరదనష్టంపై అధికారులతో సమీక్ష
- జిల్లాల్లోనూ ఆక్రమణల తొలగింపునకు హైడ్రా


# ప్రతి బాధితుడినీ ఆదుకుంటాం

సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: కేంద్రం వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి 2వేల కోట్లను తక్షణ సాయంగా అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. వరదనష్టం భారీగా ఉందని, 5300 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారని అన్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశానని, జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరానని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. జిల్లాలో పర్యటించిన ఆయన.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి వరదలపై సమీక్ష నిర్వహించారు.

2లో.

# విద్యా కమిషన్ ఏర్పాటు

ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమిషన్ ఏర్పాటు




హైదరాబాద్: తెలంగాణలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమిషన్ ఏర్పాటు చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఛైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. కమిషన్ ఛైర్మన్, సభ్యులను త్వరలో నియమించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్టు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. ఇందులో భాగంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లండి...

కేంద్రాన్ని నిలదీద్దాం: రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్ రావు సూచన

- అందరం కలిసి ఢిల్లీకి వెళ్లి సాయంపై కేంద్రాన్ని నిలదీద్దామన్న హరీశ్ రావు
- వర్షాలు, వరదలతో 30 మంది చనిపోతే 15 మంది చనిపోయినట్లు చెబుతున్నారని ఆగ్రహం
- వరద బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారన్న మాజీమంత్రి



2లో.




2లో.

## హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి వాహనాలపై దాడి

- బిఆర్ఎస్ నేతల వాహనాలపై దాడి కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం
- సంఘటనకు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# ఛత్తీస్‌ఘడ్‌లో కాల్పులు

## ఎన్‌కౌంటర్‌లో 9మంది మావోల హతం



**రాయపూర్,** సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. దంతెవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 29న నారాయణపుర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు వెల్లడించారు.

## ఉద్యోగుల సాయం 130 కోట్లు



2లో.

- సిఎంకు చెక్కును అందించిన ఉద్యోగ సంఘాలు
- సిఎం రిలీఫ్ ఫండ్‌కు 3వేలు అందించిన విద్యార్థి

# తేరుకుంటున్న తెలుగు రాష్ట్రాలు

- ఊపిరిపీల్చుకున్న ముంపు ప్రాంతాల ప్రజలు
- హైవేలపై నిలిచిపోయిన రాకపోకలు మళ్లీ ప్రారంభం
- ధ్వంసమైన రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్న అధికారులు



హైదరాబాద్: సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు దెబ్బకు అతలాకుతలమైన తెలుగు రాష్ట్రాలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. వర్ష బీభత్సానికి తెలంగాణ, ఆంధ్రప్రదేవ్ రాష్ట్రాల్లో పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ముంపు ప్రాంతాలలో రెండు రోజులుగా కరెంటు సౌకర్యం కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని బాధితులు చెబుతున్నారు. ఆహారం వండుకునే పరిస్థితి లేదని ప్రభుత్వం ఇచ్చిన భోజనం ప్యాకెట్లు, తాగు నీటితో జీవించి ఉన్నామని చెబుతున్నారు.సోమవారంతో పోల్చుకుంటే మంగళవారం వరద తగ్గడంతో కొంత ఉపశమనం కలిగిందని ప్రజలు తెలిపారు. ఇటువంటి విలయాన్ని ఇంతకుముందెప్పుడూ చూడలేదని పలువురు తెలిపారు. పొలాలన్నీ చేతికందకుండా అయిపోయాయని రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారు. రాత్రంతా కాస్త ఎత్తుగా ఉన్న ఇళ్లలో తలదాచుకున్నామని స్థానికులు తెలిపారు. కొన్ని ఇళ్లు కూలిపోయి పలువురు నిరాశ్రయిలయ్యారు. ముఖ్యంగా తెలంగాణలో ఖమ్మం, ఎపిలో విజయవాడ ప్రాంతాలు అయితే వరదల ధాటికి అతలాకుతలం అయ్యాయి. వాగులు, వంకలు ఏకమై పొంగిపొర్లి.. గ్రామాలు, కాలనీల్లోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తాయి.పలు ప్రాంతాల్లో రైల్వే ట్రాక్‌లు ధ్వంసం కావడం, మరోవైపు రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇక హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాల్లో జనాలు ఇంట్లో నుంచి బయటికి రాలేని పరిస్థితి. తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రాకపోకలు దాదాపు బంద్ అయ్యాయి. ఖమ్మం, విజయవాడ ప్రాంతాల నుంచి ప్రజలు బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. అక్కడి నుంచి ఎటూ వెళ్లలేక జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల నుంచి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు, వరద తగ్గడంతో ముంపు ప్రాంతాలు తేరుకుంటున్నాయి. హైవేలపై నిలిచిపోయిన రాకపోకలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ధ్వంసమైన రోడ్లను, రైల్వే ట్రాక్‌లను, పలు ప్రాంతాలలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరిస్తున్నారు.

## కేంద్రం ఇచ్చిన రూ.1,345 కోట్లు ఖర్చు చేయండి

- నిబంధనల మేరకు అన్ని నష్టాలకు పరిహారం
- 17న విమోచనదినం... అమిత్‌షా రాక
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎస్డీఆర్ఎఫ్(స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్)లో రూ.1,345 కోట్లు వ్యయం చేయకుండా ఉన్నాయని తాజాగా భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ముందుగా రాష్ట్రం వాటిని ఖర్చు చేయాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు.

మిగతా 2లో.

# ప్రతి బాధితుడినీ ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం నాడు మహబూబాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... అనంతరం మహబూబాబాద్ జిల్లాలో వాటిల్లిన నష్టాలపై కలెక్టరేట్ లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దాదాపు 30వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని వెల్లడించారు. సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని అభినందించారు.అధికారుల చర్యలతో ప్రాణనష్టం తగ్గించగలిగాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించాం. పంట నష్టం అంచనా వేసి పరిహారం అందజేస్తాం. నష్టపోయిన మూడు తండాలవాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. నష్టంపై కేంద్రానికి నివేదించడానికి నివేదిక తయారు చేయాలి. కేంద్రం దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. ఆస్తి, ప్రాణ నష్ట పరిశీలనకు ప్రధాని మోదీని ఆహ్వానించాం. తక్షణమే రాష్ట్రానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని కోరారు. వర్షం తగ్గినందున బురద తొలగించే పనులు అధికారులు ప్రారంభించాలి. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తే ఇళ్లలోని బురద తొలగించవచ్చు. విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది.. మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎంత ఒత్తిడి ఉన్నా హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలను కూల్చేస్తున్నాం అన్నారు. ప్రకృతి ప్రకోపిస్తే ఏం జరుగుతుందో మనం ఇతర రాష్ట్రాల్లో చూస్తున్నాం. చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. ఆక్రమణలకు సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయి. పేదల ప్రాణాలు పోయాక ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కూర్చోదు. పువ్వాడ ఆక్రమణలు తొలగించాలని హరీశ్‌రావు డిమాండ్ చేయగలరా? ఆక్రమణల తొలగింపునకు హరీశ్‌రావు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారా? చెరువులను ఆక్రమించిన వారు ఎంతటివారైనా తొలగించాల్సిందే. ఆక్రమణల తొలగింపునకు విధివిధానాలు రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని.. చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలి పెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన



అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన.. ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా?అని ప్రశ్నించారు.680 మందికి పునరావాసం కల్పించాం. సీతారామ తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను ఒకే ప్రాంతానికి తరలించి అదర్శ కాలనీ నిర్మించాలని కలెక్టర్ కు ఆదేశించాం. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందిస్తాం. తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధాన మంత్రిని కోరుతున్నాం. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని అన్నారు.రదలు వచ్చినప్పుడు కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా పరామర్శకు వచ్చారా..? మాసాయిపేటలో పసిపిల్లలు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదు. హైదరాబాద్ శివారులో పశు వైద్యురాలిని హత్యచేస్తే వెళ్లి చూడలేదు. మానవత్వం లేని మనిషి కేసీఆర్. ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడు? ఎందుకు మాట్లాడటం లేదు? స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు.

## కేంద్రం ఇచ్చిన రూ.1,345 కోట్లు ఖర్చు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిధులను పూర్తిగా వ్యయం చేసి ఈ ఏడాదికి రావాల్సిన రూ.208 కోట్ల ఎస్డీఆర్ఎఫ్‌ను రాష్ట్రం తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిధులకు సంబంధించి యుటిలైజేషన్ సర్టిఫికెట్లను(యూసీలను) కేంద్రానికి ఇవ్వడంలేదని తెలిపారు. ఆ కారణంగానే రాష్ట్రానికి మంజూరైన రూ.208 కోట్లు కేంద్రం వద్దే ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూసీలు ఇవ్వకున్నా తాత్కాలికంగా వరద బాధిత ప్రాంతాలకు తక్షణమే సాయం అందించాలని కేంద్ర హెూం సెక్రటరీని కోరామన్నారు. నిబంధనల మేరకు అన్ని నష్టాలకు కేంద్ర పరిహారం అందిస్తుందన్నారు.మంగళవారం ఇక్కడ భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో ఖమ్మం, మహబూబాబాద్ సహా 11 జిల్లాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాణనష్టం జరగడం దురదృష్టకరం. కేంద్ర ప్రభుత్వం పూర్తి తోడ్పాటును అందిస్తోంది. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితిపై ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రం హెూంమంత్రి అమిత్‌షాలు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేంద్రం పంపింది. దెబ్బతిన్న జాతీయ రహదారులు, రైల్వే ట్రాక్‌లకు వెంటనే మరమ్మతులు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని కేంద్రం అధికారులను ఆదేశించింది. మృతుల కుటుంబాలకు కేంద్రం రూ.3 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తుంది. సీఎం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. ఇందులో కేంద్ర నిధులు కలిసి ఉన్నాయో లేదో తెలియదు. రాష్ట్ర ప్రభుత్వం వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర అందించే నిధులతో బాధితులకు ఆర్థిక సాయాన్ని అందజేయాలి. వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటు వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలి.ఈ ఏడాది కూడా ఈ నెల 17న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహిస్తుంది. పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే విమోచన దిన వేడుకల్లో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా పాల్గొంటారు. కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఆహ్వానించే అంశాన్ని పరిశీలిస్తాం. తెలంగాణలో మజ్లిస్ పార్టీకి భయపడి ఏ ప్రభుత్వం కూడా విమోచనదినోత్సవాన్ని అధికారికంగా జరపలేదు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామ పంచాయతీ భవనంపై, ప్రభుత్వ పాఠశాలలపై త్రివర్ణ పతాకం ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం. రాష్ట్రంలో మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వర్షాల నేపథ్యంలో వాయిదా వేశాం. రాష్ట్రంలో పరిస్థితులు కుదుటపడిన తర్వాత ప్రారంభిస్తాం. వరద ప్రాంతాల్లో భాజపా కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు" అని కిషన్‌రెడ్డి వివరించారు. విలేకరుల సమావేశంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్‌రెడ్డి, బంగారుశ్రుతి, డి.ప్రదీప్‌కుమార్, కాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లండి..

సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:

తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా భారీగా ఆస్తి, ప్రాణనష్టం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అందరం కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని సాయంపై నిలదీద్దామని సూచించారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... వర్షాలు, వరదలతో 30 మంది చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం 15 అని చెబుతోందని మండిపడ్డారు. చనిపోయిన వారి సంఖ్యను కూడా తక్కువ చూపిస్తోందని ఆరోపించారు.ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సాగర్ ఎడమ కాలువకు గండి పడిందన్నారు. వేలాది ఎకరాలు నీటమునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారన్నారు. నిత్యావసరాలు, వివిధ డాక్యుమెంట్లు, పుస్తకాలు కొట్టుకుపోయాయని తెలిపారు.

వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేంద్రం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఎందుకు పంపించలేదో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఖమ్మం, మహబూబాబాద్ ప్రజలు బలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన వారికి తక్షణమే రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షం తగ్గి రెండు రోజులు అయినా విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేదన్నారు. మంచినీరు, ఆహారం కూడా సరఫరా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.


## హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి వాహనాలపై దాడి: కెటిఆర్ ఫైర్

/హైదరాబాద్ సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:: ఖమ్మం జిల్లా కేంద్రంలో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు వాహనాలపై కాంగ్రెస్ గుండాలు దాడికి దిగటం వారి అసహనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

దాడి గురించి తెలిసిన వెంటనే హరీష్ రావు, జగదీష్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డిలకు కెటిఆర్ ఫోన్ చేసి, సంఘటన ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచేందుకు ఖమ్మం వెళ్లిన పార్టీ నేతలను అభినందించారు. ప్రజలకు సాయం చేయటం చేతగాక%ౌ%సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి తెగబడ్డారని కెటిఆర్ మండిపడ్డారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పా..? అని ప్రశ్నించారు. ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు వెళ్లిన బిఆర్ఎస్ నాయకులపై దాడులకు తెగబడటం సిగ్గుచేటని విమర్శించారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. బిఆర్ఎస్‌కు ఇలాంటి దాడులు కొత్త కాదు అని%ౌ%గతంలో తెలంగాణ కోసం ఇలాంటి ఎన్నో దాడులను ఎదుర్కొన్నామని చెప్పారు. కాంగ్రెస్ గుండాలు ఎన్ని దాడులు చేసినా ప్రజలకు అండగా ఉండే విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ గుండాల దాడిలో తీవ్రంగా గాయపడిన బిఆర్ఎస్ కార్యకర్త సంతోష్ రెడ్డికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భారీ వర్షాలు, వరదలతో ప్రజలు సమమతమవుతుంటే ప్రజలను గాలికి వదిలేసి ప్రతిపక్షాల మీద దాడులు చేస్తుండటం కాంగ్రెస్ చేతగాని తనమని పేర్కొన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని సరైన సమయంలో ఈ కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతారని కెటిఆర్ అన్నారు.

## ఉద్యోగుల సాయం 130 కోట్లు

మహబూబాబాద్, సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:



రాష్ట్రంలో వరద సహాయక చర్యలకు తమ ఒక రోజు మూల వేతనం రూ. 130 కోట్లను తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెక్ రూపంలో అందజేసారు. ఈ మేరకు వారు సిఎంను కలసి తమవంతు సాయం అందించారు. ఉదయం సమావేశమై ఉద్యోగుల జెఎసి నిర్ణయం తీసుకుంది. ఇదిలావుంటే వరద సహాయక కార్యక్రమాలకు తన కిట్టీ బ్యాంకు నుంచి రూ.3వేలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహబూబాబాద్ జిల్లాకు చెందిన పదో తరగతి విద్యార్థిని ముత్యాల సాయి సింధు అందజేసింది. తెలుగు రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ క్రమంలో మహబూబూబాద్ లో ఓ చిన్నారి సీఎం రేవంత్‌కు తన కిడ్డీ బ్యాంకు నుంచి రూ. 3 వేలను వరద సహాయనిధిని అందించింది. తెలంగాణలో భారీ వర్షాలు జనజీవనాన్ని కకావికలం చేస్తున్నాయి. సర్వం కోల్పోయి గుక్కెడు మంచి నీళ్లు, ఆహారం కోసం దీనంగా ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరాశ్రయులకు సహాయం అందించేందుకు అనేక మంది సినీ, రాజకీయ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయి. పదో తరగతి చదువుచున్న ముత్యాల సాయి సింధు సీఎం రిలీఫ్‌ఫండ్‌కు రూ. 3 వేల రూపాయిలు అందించింది. తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల కారణంగా తీవ్ర ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 21 మంది ప్రాణాలు పోయాయి. భారీగా ఆస్తి నష్టం, పంట నష్టం సంభవించింది. వరదల కారణంగా అనేక గ్రామాలలో పరిస్థితి దారుణంగా ఉన్నాయి. అనేక గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకోవడంతో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## 23వ లా కమిషన్ ఏర్పాటు.. నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ: సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:

సుప్రీంకోర్టు, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తులను వరుసగా చైర్‌పర్సన్‌గా, సభ్యులుగా నియమించాలన్న నిబంధనతో మూడేళ్ల కాలపరిమితితో 23వ లా కమిషన్‌ను నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జఠిలమైన న్యాయపరమైన అంశాలపై కమిషన్ ప్రభుత్వానికి సలహాలు అందచేస్తుంది. న్యాయ కమిషన్ ఏర్పాటు పూర్తయిన వెంటనే కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుంది. 22వ లా కమిషన్ కాల పరిమితి ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీతో ముగిసింది.

కొత్త లా కమిషన్ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఏర్పడినట్లు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ సోమవారం రాత్రి జారీచేసిన తన ఉత్తర్వులో పేర్కొంది. 21వ లా కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్ 2015 సెప్టెంబర్‌లో, 22వ లా కమిషన్ నోటిఫికేషన్ 2020 ఫిబ్రవరిలో జారీ కాగా కమిషన్ చైర్‌పర్సన్, సభ్యులుగా సుప్రీంకోర్టు, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తులను నియమించాలన్న నిబంధనను ప్రభుత్వం పొందుపరిచింది. అయితే ఇటీవలి



కాలంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులు లా కమిషన్‌కు సారథ్యం వహించారు.

గత కొన్ని నెలలుగా చైర్‌పర్సన్ లేకుండానే కొనసాగిన 22వ లా కమిషన్ ఆగస్టు 31వ తేదీతో కాలపరిమితిని ముగించింది. చివరిగా ఉమ్మడి పౌర స్మృతి(యుసిసి)పై లా కమిషన్ రూపొందించిన కీలక నివేదిక ఇంకా పూర్తి స్థాయిలో అమలులోకి రాలేదు. జమిలి ఎన్నికలపై లా కమిషన్ రూపొందించిన నివేదిక సిద్ధమైనప్పటికీ న్యాయ మంత్రిత్వశాఖకు ఇంకా సమర్పించలేదు. చైర్‌పర్సన్ లేకుండా లా కమిషన్ తన నివేదికను సమర్పించడానికి అవకాశం లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. 22వ లా కమిషన్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన జస్టిస్(రిటైర్డ్) రీతూ రాజ్ అవస్థి కొన్ని నెలల క్రితం లోక్‌పాల్ సభ్యునిగా నియమితులయ్యారు. ఒక దేశం, ఒకే ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ సారథ్యంలో ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ ఈ ఏడాది మార్చిలో తన నివేదికను సమర్పించింది.

గత ఏడాది 22వ లా కమిషన్ యుసిసిపై తాజా సంప్రదింపులను ప్రారంభించింది. సమాజంలోని వివిధ వర్గాల నుంచి సూచనలు స్వీకరించిన అనంతరం ముసాయిదా నివేదికను రూపొందించే పనిలో ఉన్న తరుణంలో జస్టిస్ అవస్థి లోక్‌పాల్‌కు నియమితులయ్యారు. ప్రభుత్వం తాజా నోటిఫికేషన్ ప్రకారం లా కమిషన్‌కు ఒక పూర్తి కాల చైర్‌పర్సన్, మెంబర్ సెక్రటరీతోసహా నలుగురు పూర్తికాల సభ్యులు ఉంటారు. న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి, శాసనవ్యవహారాల శాఖ కార్యదర్శి ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. ఐదుగురికి మించి పార్ట్ టైమ్ సభ్యులు ఉండకూడదని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## మూడు దేశాల ఫుట్ బాల్ టోర్నమెంట్ 2024 ప్రారంభించిన సీ ఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:

మూడు దేశాలు పాల్గొనే ప్రతిష్టాత్మక ఇంటర్ కాంటినెంటల్ కప్ (4వ ఎడిషన్) 2024 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను మంగళ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతోన్న టోర్నమెంట్‌లో ఇండియాతో పాటు మారిషస్, సిరియా దేశాల జట్లు తలపడతాయి. ఇండియా, మారిషస్‌ల మధ్య తొలి మ్యాచ్ ఓపెనింగ్ సెర్మనీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఇండియా, సిరియా, మారిషస్ దేశాల జరిగే ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ క్రీడాభిమానులు, ముఖ్యంగా హైదరాబాద్ ఫుట్‌బాల్ ప్రియుల తరఫున ఆటగాళ్లకు ముఖ్యమంత్రి స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను దేశ క్రీడా రాజధానిగా మార్చాలన్న తమ ప్రభుత్వ ప్రయత్నమని వివరించారు. టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం అన్ని జట్ల ఆటగాళ్లకు సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు.

# హమ్మయ్య.. వాళ్లను రక్షించారు

**చేపల వేటకు వెళ్లి డిండి వాగులో చిక్కుకున్న చెంచులు సురక్షితం**

**ఆరు నెలల పసికందు సహా 10 మందిని కాపాడిన సహాయక బృందాలు**



అచ్చంపేట సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:
చేపల వేటకు వెళ్లి నాలుగు రోజులుగా డిండి వాగులో చిక్కుకున్న చెంచులు ప్రాణాలతో బయటపడ్డారు.ఆరు నెలల పసికందు సహా పది మందిని సహాయక బృందాలు మంగళవారం సురక్షితంగా తీసుకొచ్చాయి. నల్లగొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లికి చెందిన జల్లా గురువయ్య, అతని కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం సిద్ధాపూర్ శివారులోని డిండి వాగు మధ్యలో దెయ్యంగుండ్ల బండపై తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకొని చేపలు వేటాడుతుంటారు. ఆరు నెలల పసికందు సహా మొత్తం పది మంది నాలుగు రోజుల క్రితం చేపల వేటకు వెళ్లగా వరదలో చిక్కుకుపోయారు. ఎగువన కురిసిన వర్షాలకు డిండి రిజర్వాయర్ నుంచి దిగువకు నీరు ఉధృతంగా ప్రవహించింది.
ఈ క్రమంలో గురువయ్య కుటుంబం ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నివాసాన్ని ఈ నెల 1న వరద చుట్టుముట్టింది. సోమవారం తెల్లవారేసరికి ఆ కుటుంబం ఎటూ కదల్లేని పరిస్థితి ఏర్పడింది. సోమవారం సాయంత్రం ఈ విషయం తెలుసుకున్న పోలీసులు.. గురువయ్య కుటుంబాన్ని రక్షించేందుకు వెళ్లారు.కానీ, వరద ఉధృతంగా ఉండటం, చీకటి పడడంతో కాపాడలేకపోయాయి. అయితే, నల్లగొండ, నాగర్‌కర్నూలు జిల్లాల రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో అచ్చంపేట అగ్నిమాపక శాఖ బృందం మంగళవారం ఉదయం మరోమారు సహాయక చర్యలు చేపట్టింది. తాళ్ల సాయంతో మగవారిని, పుట్టిల్లో ఆరు నెలల పసికందు, ఇద్దరు మహిళలను సురక్షితంగా బయటికి తెచ్చింది. అనంతరం ఆ చెంచులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు



చెన్నారావుపేట, సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 45 మంది వివిధ రకాల సమస్యలతో బాధ పడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించారు. అనంతరం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలతో పాటు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలలో దోమల నివారణకు చర్యలు తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ గ్లోరీ, సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్ రామెల్, వైద్య సిబ్బంది, శివాజీ, సురేందర్, దయాకుమారి, యమున, ఆశా కార్యకర్తలు వసుమతి, మాధవి, శ్రీలత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.?


# ముందస్తు చర్యల వల్ల 3 వేల మందిని రక్షించాం

**యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు**

**రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలు**

**వరద ప్రాంతాలల్లో ఆహారం, త్రాగునీరుకు ఎలాంటి లోటు రావద్దు**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



హైదరాబాద్: సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:
కష్ట కాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునేందుకు వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితులను మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్‌లతో ఆయన టెలిఫోన్ లో సమీక్షించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం మండలాల్లో పర్యటించారు.
గంట గంటకు హైదరాబాద్‌లోని విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడుతూ వారిని అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేశారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు వస్తున్న ఫిర్యాదులు, తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పూర్తి వివరాలను జిల్లాల నుంచి తెప్పించుకోవాలని ఆయన సూచించారు.

### 117 గ్రామాల్లో 67 వేల మంది

ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 117 గ్రామాల్లో 67 వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారని, ఇందులో ఒక ఖమ్మం జిల్లాలోనే 49 వేల మంది ఉన్నారని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి 10,538 మందిని తరలించినట్టు ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల 3,039 మందిని రక్షించుకోగలిగామని ఆయన తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటి వరకు 44 ఇళు పూర్తిగా దెబ్బతినగా 600 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఇళ్లు పూర్తిగా కోల్పోయిన వారికి కొత్తగా మంజూరుచేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు వెంటనే మరమ్మతులను చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. 51 బ్రిడ్జిలు, 249 కల్వర్ట్, 166 ట్యాంక్‌లు దెబ్బతిన్నాయని, 13,342 జీవాలు మృతి చెందాయని ఆయన తెలిపారు.

ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రాకుండా

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రాకుండా అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వరద భాదితులు ఎదురు చూడాల్సిన పరిస్థితులు కల్పించకుండా సమయానికి ఆహారాన్ని అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, పసిపిల్లలు, దివ్యాంగుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. మరికొన్ని రోజులు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండాలని, నష్ట పోయిన వారిని ఆదుకుంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మళ్లీ సాధారణ జీవితం గడిపేలా చరవేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.


# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




వరంగల్ సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: వినాయక చవితికి ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని, మట్టి విగ్రహాలనే ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయి. కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి, పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతీ జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశాలతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు, కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమౌతుందన్నారు. చెరువుల్లో మట్టి మేటలను తొలిగించటానికి, చెరువులో స్వచ్ఛత కాపాడటానికి, వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని, మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసి, భక్తితో చెరువులోకి చేర్చవచ్చని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు**



వరంగల్ సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. గత మూడు రోజులుగా పడిన భారీ వర్షానికి ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, వరంగల్, ములుగు, భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో వరి, పత్తి పంటలు దెబ్బతిన్నయని అన్నారు. వర్షం బీభత్సం వల్ల చెరువులు కుంటలు తెగి పంట చేతికందే సమయంలో నీటిపాలైన పరిస్థితి చోటు చేసుకుందన్నారు. వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టినపట్టాలని అన్నారు. పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయలు ప్రకటించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గత మూడు నెలల కాలంలో ఎకరానికి ఇప్పటికే 15 వేలకు పైగా రైతులు ఖర్చు చేశారని చెప్పారు. నష్టపోయిన వారిలో కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తుఫాను వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబానికి 25 లక్షల చొప్పున ఎక్స్రేషియా ఇవ్వాలన్నారు. మూగజీవాలు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో తక్షణమే పంట బీమా పథకాన్ని అమలులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# పదిలోపు డీఎస్సీ ఫలితాలు!

**- నేడు తుది కీ విడుదల- విద్యాశాఖ కసరత్తు**

హైదరాబాద్ సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:
రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) రాతపరీక్షలకు సంబంధించిన తుది కీ విడుదలపై విద్యాశాఖ అధికారుల కసరత్తు పూర్తయ్యింది. బుధవారం తుది కీ విడుదలయ్యే అవకాశమున్నది. ఈ దిశగా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు రాతపరీక్షలకు హాజరయ్యారు. 34,694 (12.39 శాతం) మంది గైర్హాజరయ్యారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.
స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండితులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాలకు మాధ్యమాల వారీగా వేర్వేరుగా ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లను గతనెల 13న పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ప్రాథమిక కీపై 28 వేలకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వాటిని సబ్జెక్టు నిపుణులు పరిశీలించారు. బుధవారం తుది కీని విడుదల చేస్తారు.ప్రశ్నాపత్రాల్లో ఉండే తప్పులను గుర్తించడం, వాటికి మార్కులు కలుపుతారా? లేదంటే ఆ ప్రశ్నలను తొలగిస్తారా? అన్నది బుధవారం స్పష్టత రానుంది. ఇంకోవైపు డీఎస్సీ రాతపరీక్షలో రెండు విడతల్లో 18 ప్రశ్నలు తిరిగి వచ్చాయి.వాటిపైనా విద్యాశాఖ అధికారులు వివరణ ఇవ్వనున్నారు. ఈనెల పదో తేదీలోగా డీఎస్సీ ఫలితాలను ప్రకటించే అవకాశమున్నది. తొలుత గురుపూజోత్సవం సందర్భంగా గురువారం డీఎస్సీ ఫలితాలను ప్రకటించాలని భావించినప్పటికీ వీలు కావడం లేదని తెలిసింది. టెట్ మార్కులను కలిపి డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ లిస్టు (జీఆర్ఎల్)ను ప్రకటిస్తారు. ఆ తర్వాత రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా జిల్లాల వారీగా పోస్టుల వారీగా 1:3 నిష్పత్తి చొప్పున మెరిట్ జాబితాను విద్యాశాఖ విడుదల చేస్తుంది. ధ్రువపత్రాల పరిశీలన ముగిసిన తర్వాత 1:1 నిష్పత్తిలో జిల్లాల వారీగా ఉపాధ్యాయ పోస్టుల వారీగా అభ్యర్థుల ఎంపిక జాబితాను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారు.



# ఒక్క పాల ప్యాకెట్ ప్లీజ్

**విజయవాడ బాధితుల విన్నపాలు**

**పాల కొరతతో అర లీటర్ ప్యాకెట్ రూ.80**

**అయినా లభించని దుస్థితి**

విజయవాడ సెప్టెంబరు 3 ప్రజావినికిడి,:
భారీ వర్షానికి వరదలో మునిగిన విజయవాడలో పాల కొరత ఏర్పడింది. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు అమాంతం పాల రేట్లు పెంచేశారు. అర లీటర్ పాల ప్యాకెట్ ధర రూ.70-80 వరకు విక్రయిస్తున్నారు. ఇళ్లలో పిల్లలు ఉన్నారని, కనీసం ఒక్క ప్యాకెట్ అయినా పాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాగా, విజయ డెయిరీ, కృష్ణ మిల్క్ యూనియన్ సెంట్రల్ ఆఫీసులు నీట మునిగాయి. దాదాపు లక్షల లీటర్ల పాలు, పెరుగు ప్యాకెట్లు చెడిపోయాయి. దాంతో పాల కొరత తీవ్రమైంది. దీంతో ఇతర జిల్లాల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి పాలను తెప్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 2003 బ్యాచ్10వ తరగతి విద్యార్థులు..



ప్రజావినికిడి,(రంగారెడ్డి): దాదాపు 22 ఏళ్ళ క్రితం వాళ్ళంతా ఒకే స్కూల్లో చదువుకున్నారు.ఆ తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.కొందరు ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తుంటే మరికొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇంకొందరు బిజినెస్లు చేసుకుంటున్నారు. వీళ్ళంతా 22ఏళ్ళ తర్వాత మహేశ్వరంలోని కాకి సత్యనారాయణ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని ఇలా కలుసుకున్నారు. ఆ అపూర్వ కలయిక వేల ఆనందంతో అటలా డుకున్నారు. పాటలు కూడ పాడుకున్నారు. మరోసారి చిన్నపిల్లలా మారి ఒకరినొకరు ఆప్యాయంగా పలుక రించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వీళ్ళంతా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు. 2003లో 10వ తరగతి పూర్తి చేసుకున్నారు.ఈ సమ్మేళనంలో 140 మంది పాల్గొనగా 20 మందికి పైగా అమ్మాయిలు కూడ ఉన్నారు. వీళ్ళలో చాలా మంది 2003 తర్వాత ఇప్పుడే కలుసుకోవడం విశేషం. ఇన్నాళ్ళకు చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో చెప్పలేని అనుభూతికి లోనియ్యారు. ఆనందంతో అలాయి బలాయ్ చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో చేసిన కొంటె పనులను గుర్తు చేసుకొని ఎంజాయ్ చేశారు. చనిపోయిన తమ క్లాస్ మెంట్లకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారందరి ఫోన్ నంబర్లు సేకరించి చివరకు ఇలా కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు శ్రీశైలం, సత్తయ్య, భాస్కర్, జగన్ మోహన్, రాందాస్,ఇంద్రసేన, పెంటారెడ్డి, చైతన్యకుమార్, నిర్వాహకులు ఆదిల్లా మల్లేష్,దేవేందర్ నాయక్,చక్రిఅశోక్, గుడిసె మల్లేష్,ఎం శంకర్,డి.అశోక్, ఆంధ్యా నాయక్,డి జంగయ్య, రాఘవచారి,వెంకటేష్, మహేష్,ప్రభాకర్, రాజేష్ కన్నా, మోతిలాల్ పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# శేష దత్తగిరి ఆశ్రమంలో

# శివ రుద్రాభిషేకం.. గణపతి హోమం..



ప్రజావినికిడి, (సంగారెడ్డి) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బద్దీపూర్ గ్రామంలో శేష దత్తగిరి ఆశ్రమంలో శ్రావణ మాసం చివరి రోజు సోమవారం కావడంతో శేష దత్తగిరి ఆశ్రమంలో శివుడికి రుద్రాభిషేకం, గణపతి హోమ కార్యక్రమ పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ హోమియోపతి వైద్యులు,సికింద్రాబాద్ కంటేస్ట్ బిఎస్పి ఎంపీ అభ్యర్థి డాక్టర్ దండెపు బసవానందం ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శేష దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైశ్య శిఖమని అవధూత గిరి మహారాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలోప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ దందేపు బసవానందం మాట్లాడుతూ,దత్తగిరి ఆశ్రమ హోమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరికీ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు

# విద్యతోనే సమాజాభివృద్ధి

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్ వితరణ**

**ఎమ్మెల్యే వేతనంతో కళాశాల స్వీపర్, వాచ్ మెన్ లకు ఏడాది జీతాలు**

**మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింహులు" చేతుల మీదుగా చెక్కులు, కంప్యూటర్ పంపిణీ**

**ఎమ్మెల్యే శంకర్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే "బక్కని"**




ప్రజావినికిడి,(షాద్ నగర్): సమాజంలో విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని విద్య కోసం ఎంత చేసినా తక్కువేనని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన "ఎమ్మెల్యే వేతనం" ద్వారా కళాశాల సిబ్బందికి వేతనాలను 72 వేల రూపాయల చెక్కులను అందజేశారు.మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు చేతుల మీదుగా కళాశాల సిబ్బందికి ఈ చెక్కులతో పాటు ఓ కంప్యూటర్ ను కళాశాల కోసం వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్యాం, కళాశాల ప్రిన్సిపల్ మంజుల సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు మాట్లాడుతూ,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రతి ఒక్కరు మెలిగిన వాడే సమాజం బాగుపడుతుందని సూచించారు.ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ తన వేతనం ద్వారా కళాశాలకు కంప్యూటర్ మరియు సిబ్బందికి వేతనాలు ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ మంజుల,గ్రామ పెద్దలు శ్యామ్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, ఎమ్మెల్యే శంకర్లను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రాజు మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గుప్తా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రేఖల మల్లేష్ బాయ్ బబ్లు షబ్బీర్ కళాశాల ప్రిన్సిపల్ మంజుల లెక్చరర్ ప్రశాంత్ శ్రీశైలంతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నేత రఘు,కుమార్ గౌడ్, చంద్రశేఖర్,సింగారం సుదర్శన్,ముబారక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడమే నాకిష్టం

**: పుల్లూరి ఉపేందర్ గుప్త..**

**విద్యార్థినుల చదువులకు**

**పుల్లూరి ఉపేందర్ గుప్త ఆర్థిక సహాయం..**

**విద్యార్థినులకు రూ.20వేల అందజేత..**



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ పీ అండ్ టీ కాలనీకి చెందిన కరాటే మాస్టర్ తీగల శ్రీనివాస్ కిడ్నీలు చెడిపోయి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్,లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ బంజారా-320డీ రీజియన్ చైర్ పర్సన్ లయన్ పుల్లూరి ఉపేందర్ గుప్త, లయన్స్ క్లబ్ సభ్యులు జె.మురళీకృష్ణలు ముందుకు వచ్చారు. శ్రీనివాస్ ఇద్దరు పిల్లల చదువుల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా పుల్లూరి ఉపేందర్ గుప్త మాట్లాడుతూ బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తూ,వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామని తెలిపారు.అందులో భాగంగా తీగల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా ఆయన పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.అదే విధంగా పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తె, మెట్టెలు,నూతన వస్త్రాలు,నగదును తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేమని వివరించారు.దాతల నుండి ఎలాంటి సహాయ సహకారాలు తీసుకోకుండానే తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు. పేదలకు సేవ చేయడం తనకు ఇష్టమని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ సభ్యులు పుల్లూరి చరణ్ కుమార్,శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపుతున్న పుల్లూరి ఉపేందర్ గుప్త.. తన తల్లి జ్ఞాపకార్థం పుల్లూరి ఉపేందర్ గుప్త పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ ను స్థాపించి తద్వారా హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా,గాంధీ, నిలోఫర్ తదితర ఆస్పత్రిల వద్ద వందలాది మంది పేదలకు, రోగుల బంధువులకు ప్రతినిత్యం అన్నదానం చేస్తున్నారు.దీంతో పాటు కార్తీకమాసంలో అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన వందలాది మంది స్వాములకు మండల కాలం పాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరి ఉపేందర్ గుప్త చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు ఆయనకు సేవా పురస్కార అవార్డులను సైతం అందజేశాయి.పుల్లూరి ఉపేందర్ గుప్త సేవలను పలువురు కొనియాడారు.

# డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర రావు**

**షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

**షాద్ నగర్ డివిజన్లో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసుల పై ఆరా..!**






ప్రజావినికిడి,(షాద్ నగర్): సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది సేవలు అందించేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ రకాల వ్యాధుల వలన అడ్మిట్ అయిన ఇన్ పేషెంట్లను ఆయన పరామర్శించారు. పేషెంట్లతో ఆయన మాట్లాడి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.షాద్ నగర్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషంట్లందరికీ అవసరమైన రక్త పరీక్షలన్నీ కూడా చేయించాలని,వారికి సరియైన మందులు అందజేయాలని ఆదేశించారు.డివిజన్లో మొత్తం ఇప్పటివరకు 9 డెంగ్యూ కేసులు నమోదయి ఉన్నాయని, ఇందులో ఎనిమిది మందికి స్వాంతన చేకూరిందని, సత్యనారాయణ అనే మరొకరిని మాత్రం హైదరాబాద్ కు రిఫర్ చేసినట్లు సిబ్బంది వివరించారు.ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ మరియు చికెన్ గునియా వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరీక్షల నిమిత్తము కావలసిన ల్యాబ్ కిట్లు అందుబాటులో లేకపోతే,ఇండెంట్ పెట్టండి వెంటనే సరఫరా చేస్తామని డాక్టర్ శ్రీనివాసరెడ్డి సూపరిండెంట్ కి తెలియజేశారు.ఈ సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటైన మీడియా సమావేశంలో డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ఈ వర్షాకాలంలో ఈగల వలన,దోమల వలన వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా (బోదకాల వ్యాధి), చికెన్ గునియా,టైఫాయిడ్, వాంతులు, విరేచనాలు, గ్యాస్ట్రో, ఎంటర్రైటిస్ మరియు కలరా వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.ఈ సీజన్లో వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్లను వేడి చేసుకొని గోరువెచ్చగా తాగాలని, ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు వండుకొని తినాలని, షాద్ నగర్ ప్రజలకు తెలియజేశారు. ఎవరికైనా దగ్గు, జలుబు,జ్వరము వస్తే, వెంటనే గ్రామాలలో ఉన్న ఏఎన్ఎంలను మరియు ఆశలను, మా ఆరోగ్య సిబ్బందిని కలిసి తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అలాగే షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా,డెంగు, చికెన్ గునియా , టైఫాయిడ్లకు కావలసిన పరీక్షలకు కిట్లు అన్ని అందుబాటులో ఉన్నాయని,అందరూ పరీక్షలు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ సీజన్లో ప్రజలందరూ అప్రమత్తంగా జాగ్రుతులై ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డిప్యూటీ డిఎంఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి,షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి,జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె శ్రీనివాసులు, డిఎం మెన్ హెచ్ ఓ సి సి సురేష్,ఎంపీహెచ్వో శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో కూల్చివేతలు

**హైడ్రా ఆదేశాలతో రంగంలోకి అధికారులు**

**సర్కారీ భూముల్లో నిర్మాణాల తొలగింపు**

**హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతంలో హైడ్రా అధికారుల బృందం రహస్య పర్యటన**



శంషాబాద్, ఎల్బీనగర్, సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: హైడ్రా ఆదేశాల మేరకు.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పలు చోట్ల ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలను జిల్లా యంత్రాంగం మంగళవారం కూల్చివేసింది. అయితే, ఇటీవలే బీఆర్ఎసకు రాజీనామా చేసి కాంగ్రెసలో చేరిన మునిసిపల్ చైర్మన్.. ఈ కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసుల జోక్యంతో కూల్చివేతలు కొనసాగాయి. అమీన్‌పూర్ పరిధిలోని పలు ఆక్రమణలను ఇప్పటికే హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూడుసార్లు స్వయంగా పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. హైడ్రాకు అందిన ఫిర్యాదులు, నివేదికల మేరకు ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించాలని తహసీల్దార్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు అధికారులు ఐలాపూర్ తండాకు చేరుకున్నారు.ప్రభుత్వ భూమిలో వేసిన లే-అవుట్ హద్దురాళ్లను తొలగించారు. అక్కడ నిర్మించిన గదిని నేలమట్టం చేశారు. అది ప్రభుత్వ భూమి అని పేర్కొంటూ బోర్డును ఏర్పాటు చేశారు. తర్వాత అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధి బందంకొమ్ము రోడ్డులో ఉన్న సర్వే నంబర్ 462లో ఆక్రమణలను తొలగించారు. ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్ సెక్యూరిటీ గదితో పాటు గేట్‌ను, ప్రహరీని తొలగించారు. సర్వే బృందాల సూచలన మేరకు మార్కింగ్ చేసి, హద్దులను ఏర్పాటు చేశారు. కాగా.. సర్వే నంబర్ 462లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తొలగించేటప్పుడు.. మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అక్కడికి చేరుకుని అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

తాను కొనుగోలు చేసిన భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ.. తనకు ఎలాంటి నోటీసులూ ఇవ్వకుండా అందులోని కట్టడాలను కూల్చివేయడం తగదని, కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరిస్తున్నారని వాగ్వాదానికి దిగారు. కూల్చివేతలు జరగకుండా ఓ వాహనాన్ని అడ్డంగా నిలిపారు. ఆయనకు మద్దతుగా ఆయన అనుచరులు పెద్ద ఎత్తున వాహనాల్లో అక్కడికి తరలివచ్చారు. మునిసిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్, కౌన్సిలర్లు అక్కడికి చేరుకున్నారు. రాజకీయ కక్షతోనే కూల్చివేతలు చేపడుతున్నారని ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కానీ, పోలీసులు వారిని చెదరగొట్టి కూల్చివేతలు కొనసాగేలా చూశారు. దీంతో అక్కడున్న దుకాణాల వారు తమ సామగ్రిని తరలించారు..వారం రోజులుగా హిమాయత్‌సాగర్ పరివాహక ప్రాంతంలో అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు.. మంగళవారం మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్, నాగిరెడ్డి గూడ రెవెన్యూ పరిధిలో రహస్యంగా పర్యటించినట్టు తెలుస్తోంది. కాగా.. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో ఆక్రమణలు, కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. చెరువుల ఆక్రమణలపై ఆయన కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# వరద పరిస్థితులపై మాజీ సీఎం జగన్ సమీక్ష

## పార్టీ పరంగా కోటి విరాళం ప్రకటన



అమరావతి: సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిపై మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ నాయకులతో సమీక్షించారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నట్లు వైసీపీ అధినేత జగన్ వెల్లడించారు. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదని, లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో పలువురు నాయకులు జగన్ కు తెలిపారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ, సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. దీంతో వరద బాధితులు అనారోగ్యం పాలవుతున్నా, వారికి మందులు కూడా లభించడం లేదని, చివరకు పాలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న వైయస్ జగన్... వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఘోర తప్పిదం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని, అయినా నింద తమపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు.

# ప్రతి ఒక్కరికీ ఆహారం అందాలి

## : అధికారులకు చంద్రబాబు ఆదేశాలు



- వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక
- చర్యలపై అధికారులతో సమీక్ష
- 5 హెలికాప్టర్లతో ఆహార పంపిణీ
- చేపట్టినట్లు తెలిపిన అధికారులు
- టెలికాన్ఫరెన్స్ ద్వారా విధుల్లో ఉన్న
- సిబ్బందితో మాట్లాడిన ఏపీ సీఎం

అమరావతి సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించే పరిస్థితి ఉండొద్దని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. వరద బాధితులకు అందుతున్న సాయంపై ఆరా తీశారు. సహాయక విధుల్లో నిమగ్నమైన అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మంగళవారం ఉదయం నుంచి జరిగిన ఆహార పంపిణీ వివరాలపై అధికారులను ఆరా తీశారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో 5 హెలికాప్టర్లతో ఆహార పంపిణీ చేపట్టినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు తిండి, నీరు లేకుండా ఉంటే కలిగే బాధను అర్థం చేసుకుని పనిచేయాలని చెప్పారు. బాధితులకు మూడు పూటలా ఆహారం అందించాలని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లలేని చోట డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించాలని సూచించారు. వందకు వంద శాతం ఆహార పంపిణీ జరగాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



# దేవుడి దయ వల్ల పెద్ద ప్రమాదం తప్పింది

## : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




అమరావతి: సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: విజయవాడ వరదలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర హోంమంత్రి అనిత కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీరు వల్లే ఇప్పుడీ వరదలు, ఇబ్బందులు వచ్చాయని అన్నారు. దేవుడి దయ వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. ఇంకో 12 వేల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటే ఊహించినంత ప్రమాదం జరిగి ఉండేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణలోనూ భారీ వర్షాలు పడడం, అక్కడ్నించి నీరు ఏపీ వైపుకు రావడం వల్ల వరద పరిస్థితులు తలెత్తాయని పవన్ వివరించారు. విజయవాడ ఇంత తీవ్రంగా నష్టపోవడానికి కారణం... గత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడమేనని అన్నారు. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వ వైఖరి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. ప్రాజెక్టుల పట్ల పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించారని ఆరోపించారు. ప్రాజెక్టుల్లో చిన్న చిన్న లాక్ లను కూడా విస్మరించారని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రేయింబవళ్లు సహాయక చర్యల్లో నిమగ్నమైందని, చిన్నపాటి ప్రాంతానికి కూడా ఒక ఐఏఎస్ అధికారిని నియమించి సహాయక చర్యలను ముందుకు తీసుకెళుతున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. ఇది ఎవరి తప్పు అని చర్చించడం కంటే, ఎంతమందికి ఇప్పుడు సహాయపడగలం అనే అంశానికే తాము అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. విజయవాడలో వరద నీరు తగ్గగానే, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ఏంచేయాలో పక్కా ప్రణాళికతో ముందుకెళతామని వివరించారు. అవుట్ లెట్ కాలువలు, వరద కాలువల నిర్మాణంపై దృష్టిసారిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబుతో ఈ విషయంపై చర్చిస్తామని పవన్ వెల్లడించారు. అంతకుముందు, అమరావతిలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో వరదకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను పవన్ కల్యాణ్ తిలకించారు.

# 'అపరాజిత' బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం



కోల్ కతా సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: తీవ్ర విమర్శల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లు 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు'ను మంగళవారం ప్రవేశపెట్టింది. దానిపై చర్చ అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ ఈ బిల్లు చారిత్రాత్మకం అన్నారు. గవర్నర్ ఈ బిల్లుపై సంతకం చేయాలని విపక్షం అడగాలన్నారు. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత తమదన్నారు. బిల్లు ఆమోదం పొందితే అపరాజిత టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామని, బాధితులకు సత్వర న్యాయం అందిస్తామని అన్నారు. ఉన్నావ్, హథ్రాస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడ్డం లేదని, కానీ బెంగాల్ ఘటనపై మాట్లాడుతున్నారని విమర్శించారు.అపరాజిత బిల్లుపై బిజెపి చేసిన సూచనలకు ఆమోదం లభించలేదు. దానిపై బిజెపి నిరసన వ్యక్తం చేయడంతో అసెంబ్లీలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. కోల్ కతా లోని ఆర్ జి కర్ వైద్య కళాశాలలో ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన నేపథ్యంలో ఈ బిల్లు తెచ్చారు. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ను అరెస్టు చేశారు. ఇదివరకే పోలీస్ పౌర వాలంటీర్ సంజయ్ రాయన్ ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.ం

# వరద బాధితుల కోసం విరాళాల వెల్లువ

## ఏపీ సీఎం సహాయ నిధికి రూ.1 కోటి విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

## వరద సహాయక చర్యల కోసం తెలంగాణ గవర్నర్ రూ.30 లక్షల విరాళం



అమరావతి: సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వరద బాధితులకు రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఏపీలో వరద పరిస్థితుల పట్ల ఆయన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఏపీ సీఎం సహాయ నిధికి విరాళం ప్రకటించారు. బుధవారం సీఎం చంద్రబాబును కలిసి రూ.1 కోటి విరాళం అందిస్తానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను మానిటరింగ్ చేశారు. ఈ సందర్భంగా చేపట్టిన సమీక్షలో రాష్ట్ర హోం శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సీఎం చంద్రబాబుకు కోటి రూపాయల చెక్ అందించిన వేమిరెడ్డి దంపతులు: ఏపీలో వరద బీభత్సం పట్ల టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చలించిపోయారు. ఈ క్రమంలో ఆయన వరద బాధితులకు సాయం చేసేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు తన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతితో కలిసి విజయవాడలో సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల ఎన్నికల్లో నెల్లూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఘనవిజయం సాధించగా ఆయన భార్య ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలుపొందారు. రాష్ట్రంలో భారీ ఎత్తును సంభవించిన వరదలతో ముంపు బాధితులు పడుతున్న ఇబ్బందులను చూసి ఎన్ఆర్ఐ, పారిశ్రామిక వేత్త గుత్తికొండ శ్రీనివాస్ చలించిపోయారు. బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సాయంలో తన వంతుగా భాగస్వామి అయ్యేందుకు సీఎం సహాయ నిధికి విరాళం అందించారు. సీఎం చంద్రబాబు నాయుడుని విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో కలిసి రూ.1 కోటి చెక్కును అందించారు. వరద బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు తనను ఎంతో బాధకు గురి చేశాయని, వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో పాలుపంచుకునేందుకు విరాళం అందించానని శ్రీనివాస్ అన్నారు. ధార్మిక కార్యక్రమాలకు శ్రీనివాస్ ఎక్కువగా విరాళాలు ఇస్తారని, గతంలోనూ కాణిపాకం దేవాలయాభివృద్ధికి రూ.18 కోట్లు అందజేశారని సీఎం చంద్రబాబు అన్నారు. విపత్తు సమయంలో ముందుకొచ్చి విరాళం అందించినందుకు శ్రీనివాస్ ను సీఎం అభినందించారు.తెలంగాణ గవర్నర్ రూ.30 లక్షల విరాళం: తెలంగాణలో భారీ వర్షాలు, వరదల వల్ల పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగింది. ప్రాణనష్టం కూడా సంభవించింది. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు వరద సహాయక చర్యల కోసం విరాళాలు ప్రకటిస్తున్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సహాయక చర్యల కోసం రూ.30 లక్షల విరాళం ఇచ్చారు. తన నిధుల్లో నుంచి ముప్పై లక్షల రూపాయలను రెడ్ క్రాస్ సొసైటికి ఇచ్చారు. తక్షణ వరద సహాయం అందించాలని ఆయన రెడ్ క్రాస్ సొసైటీకి సూచించారు. అదే సమయంలో భారీగా కురుస్తున్న వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెడ్ క్రాస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ఎస్ఎస్, ఎన్జీవోలు ప్రభుత్వంతో కలిసి పని చేయాలన్నారు. భయాందోళన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చెప్పారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. జూనియర్ ఎన్టీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి లోకేష్ అభినందనలు: భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలను ఆదుకునేందుకు టాలీవుడ్ ప్రముఖులు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ జూ.ఎన్టీఆర్ తన వంతుగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు రూ. 50 లక్షల చొప్పున విరాళం ప్రకటించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయనిధికి ఆయన ఈ విరాళాన్ని అందచేయనున్నారు. వరద బాధితులకు భారీ విరాళాన్ని ప్రకటించిన తారక్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. విరాళం అందించిన మరో హీరో విశ్వక్ సేన్‌కు కూడా సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# విపత్కర పరిస్థితుల్లోనూ విమర్శలా..?

## - ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి

### : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్గౌడ్

### - హిమాయత్సాగర్, ఉస్మాన్నగర్ను పరిశీలించిన మంత్రి




గండిపేట్ సెప్టెంబరు 3 ప్రజావినికిడి,: విపత్కర పరిస్థితుల్లోనూ ఒకరు ఫామ్హౌజ్లో.. మరొకరు విదేశాల్లో ఉండి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్గౌడ్ అన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు కాదని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. రంగారెడ్డి జిల్లాలోని జంట జలాశయాలు హిమాయత్సాగర్, ఉస్మాన్సాగర్ చెరువులను జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి మంత్రి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మరో 5 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తే జలశయాలు నిండుతాయని తెలిపారు. ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. దిగువ ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరిగిన బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చనిపోయిన వారంతా ప్రమాదవశాత్తు వరదల కారణంగా చనిపోయిన వారే తప్పా ప్రభుత్వ నిర్లక్ష్యం ఎక్కడా లేదన్నారు. ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వరదలతో భారీ నష్టం జరిగిందని.. కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయంగా రూ.2 వేల కోట్ల ఆర్థిక సాయం చేయాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఇప్పటి వరకు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి నరేందర్, రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, కార్పొరేటర్లు, జలమండలి అధికారులు తదితరులు ఉన్నారు.




# జనక అయితే గనక .. నవ్విస్తుందట !

సుహాస్, సంకీర్తన జంటగా నటిస్తున్న 'జనక అయితే గనక' ఈ నెల 7న విడుదల కానుంది. సందీర్ రెడ్డి బండ్ల దర్శకత్వంలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మించారు. శిరీష్ సమర్పకుడు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ'సుహాస్ ప్రతి సినిమాతో ఒక్కో మెట్టు ఎక్కుతున్నాడు. కొత్త కథలు అందించే ప్రయత్నం చేస్తున్నాడు. 'జనక అయితే గనక' కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. ఆద్యంతం నవ్విస్తుంది' అని చెప్పారు. సుహాస్ మాట్లాడుతూ 'కథ విన్నప్పుడు నవ్వుతూనే ఉన్నా. ఈ సినిమాను ఓవర్సీసలో రిలీజ్ చేస్తున్నా' అని చెప్పారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ కథ బాగుందని మెచ్చుకున్నారని దర్శకుడు సందీ?పరెడ్డి చెప్పారు.

# మహిళలకు ఇది చీకటి కాలం

## చట్టాలను మార్చాలంటున్న అనన్య పాండే

ఇది మహిళలకు చీకటి కాలమని బాలీవుడ్ నటి అనన్యపాండే అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. గతంతో పోలిస్తే ఇప్పుడు నటీమణులు వారి సమస్యలను ధైర్యంగా చెప్పగలుగుతున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయం గురించి మహిళలకు అవగాహన ఉండాలి. ప్రస్తుతం చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇది మహిళలకు చీకటి కాలం. ఈ దాడులను ఆపడం కోసం ఏం చేయాలో ఆలోచించాలి. మన చుట్టూ ఉండే పరిసరాలను గమనించుకుంటూ ప్రతి వ్యక్తిపైనా అవగాహన కలిగిఉండాలి. నేను ఇలాంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉంటాను. వాస్తవానికి చట్టాలను మార్చాల్సిన సమయం వచ్చింది. ఇది చాలా అవసరమైన నిర్ణయం. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో అనన్య 'లైగర్' గురించి ప్రస్తావించారు. సినిమాల్లోని సన్నివేశాలపై హీరోయిన్లు ధైర్యంగా వారి అభిప్రాయాన్ని తెలపాలని అనన్య అన్నారు. 'నాకు ఏదైనా స్క్రిప్ట్ చెప్పినప్పుడు అది బాగా లేదనిపిస్తే.. వెంటనే స్పందిస్తాను. 'లైగర్' స్క్రిప్ట్ చదివిన తర్వాత కొన్ని మార్పులు చెప్పాను. మరికొన్ని సన్నివేశాలు మార్చాలని సూచించాను. ఆ చిత్రబృందం నా సలహాలను పాటించింది. ఎంతో ఆనందంగా అనిపించింది. ఇలా అందరూ చెప్పగలగాలి' అని వివరించారు.




# రాజమౌళి స్ఫూర్తితో గోట్ సినిమా నిర్మాణం



గోట్' చిత్రంలో దళపతి విజయ్‌ను కొత్తగా చూపించబోతున్నాం. భారీ తారాగణం ఉన్నా ఏడాదిలో చిత్రీకరణ పూర్తి చేశాం. దీనికి స్ఫూర్తి రాజమౌళి గారే. నేను ఆయనకు పెద్ద అభిమానిని. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేయడం గౌరవంగా భావిస్తున్నాను' అని దర్శకుడు వెంకట్ ప్రభు చెప్పారు. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు ప్రశాంత్ మాట్లాడుతూ 'ఇదొక అద్భుతమైన చిత్రం. ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఇంతమంది స్టార్స్‌తో ఒక సినిమా తీయడం మామూలు విషయం కాదు. వెంకట్ ప్రభు చాలా కష్టపడ్డారు. యువన్ మ్యూజిక్ ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణ' అన్నారు. నిర్మాత అర్చనా కల్పాతి మాట్లాడుతూ 'ది గోట్' చిత్రం గొప్ప విజయాన్ని సాధిస్తుదనే నమ్మకం ఉంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలసి పనిచేయడం ఆనందంగా ఉంది. చాలా ఎక్కువ థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. సినిమాను ఎంజాయ్ చేయండి' అని ప్రేక్షకులను కోరారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'నా కెరీర్ ప్రారంభంలోనే ఈ చిత్రంతో చాలా గొప్ప నటీనటులతో పనిచేసే అవకాశం దక్కింది. విజయ్ గారు చాలా కూల్‌గా ఉంటారు. ఆయనతో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాను. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి' అన్నారు. విజయ్, వెంకట్ ప్రభుతో కలసి పనిచేసే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉంది అని లైలా చెప్పారు. చాలా రోజుల తర్వాత నా సినిమా వస్తోంది, మిమ్మల్ని అలరిస్తుంది అని స్నేహ అన్నారు.

# 5వ సినిమాకు త్రిష సైన్!

సీనియర్ స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్ గా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలకు పైగా అయింది. సాధారణంగా హీరోయిన్స్ పదేళ్లు స్టార్ హీరోయిన్ గా కొనసాగడం గగనం. అలాంటిది రెండు దశాబ్దాలుగా త్రిష తన స్టార్‌డమ్ ను కొనసాగిస్తూనే ఉంది. 41 ఏళ్ల వయసులోనూ వరుసగా పెద్ద హీరోలతో బ్యాక్ టు బ్యాక్ క్రేజీ సినిమాల్లో నటిస్తున్న ఘనత ఈ అమ్మడికి దక్కింది. ఇప్పటికే నాలుగు పెద్ద సినిమాలను ఈమె చేస్తుంది. తమిళ్, తెలుగు, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్న త్రిష కి మరో స్టార్ హీరో క్రేజీ మూవీ లో ఛాన్స్ దక్కినట్లు తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ప్రస్తుతం త్రిష తెలుగు లో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా విశ్వంభర సినిమాలో నటిస్తోంది. బింబిసార దర్శకుడు వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న విశ్వంభర సినిమాకు సంబంధించిన షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. 2025 సంక్రాంతికి విశ్వంభర సినిమా తో త్రిష రాబోతుంది. తమిళ్ స్టార్ హీరో అజిత్ కు జోడీగా విదా ముయార్చి సినిమాలో త్రిష నటిస్తోంది. మగిజ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతున్న ఆ భారీ చిత్రం కూడా 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక మలయాళంలో సూపర్ స్టార్ మోహన్ లాల్ తో 'రామ్' అనే సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా పై మలయాళ సినీ ప్రేక్షకులతో పాటు తమిళ్, తెలుగు ప్రేక్షకులు ఆసక్తి కనబర్చుతున్నారు. తమిళంలో మరో మూవీ థగ్ లైఫ్ లోనూ త్రిష నటిస్తోంది. మణిరత్నం దర్శకత్వంలో యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా రూపొందుతున్న థగ్ లైఫ్ లో త్రిష నటిస్తున్న నేపథ్యంలో అంచనాలు ఆసక్తి మరింత ఎక్కువ అయ్యింది. ఇంత మంది స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తున్న త్రిష మరో బిగ్ చిత్రంలో హీరోయిన్ గా ఎంపిక అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. అదే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందబోతున్న 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా చకచక పనులు ముగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ వారు తమిళ్ లో అజిత్ తో నిర్మించబోతున్న ఈ భారీ బడ్జెట్ సినిమా లో త్రిష ను నటింపజేసేందుకు ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. గుడ్ బ్యాడ్ అగ్లీ అనే విభిన్నమైన టైటిల్ కారణంగా సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. తమిళ్ లో అజిత్ సినిమా లు వరుసగా భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. కానీ తెలుగులో మాత్రం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోవడంలో విఫలం అవుతున్నాయి. ఈసారి తెలుగు నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో సినిమా రూపొందుతోంది కనుక అజిత్ కు హిట్ టాలీవుడ్ లో దక్కేనా చూడాలి. త్రిష ప్రస్తుతం నటిస్తున్న అన్ని తెలుగేతర సినిమాలూ తెలుగు లో డబ్ అవ్వబోతున్నాయి.



# ఆదిత్య 369 కోసం చిరంజీవి ప్రచారం

బాలకృష్ణతో కలిసి ఓ ఫ్యాక్షన్ మూవీ చేయాలని ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి బాలకృష్ణ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈవెంట్‌కు చిరు, వెంకటేశ్ సహా పలువురు నటీనటులు, దర్శకులు హాజరై బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి' పాత్రలతో కథ సిద్ధం చేయాలని చిరంజీవి దర్శకులకు పిలుపునిచ్చారు. మరి అది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలియదు కానీ, ఒకప్పుడు బాలకృష్ణ సినిమా కోసం చిరు ప్రచారం చేశారు. తండ్రి నట వారసత్వం పుణికి పుచ్చుకున్న బాలకృష్ణ తన సినీ కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో అద్భుతమైన పాత్రల్లో నటించారు. అలాంటి చిత్రాల్లో 'ఆదిత్య 369' ఒకటి. . ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొని సందడి చేశారు. 'ఆదిత్య 369' రిలీజ్ అయిన తర్వాత మరింత ప్రచారం కల్పించడానికి, పిల్లలను, ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకర్షించడానికి నిర్మాత దూరదర్శన్‌లో ప్రకటనలు ప్రసారం చేయాలని ప్లాన్ చేశారు. చిరంజీవితో ప్రచారం చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావించి ఆయన్ను రిక్వెస్ట్ చేశారట. నిర్మాత అడగ్గానే వెంటనే ఒప్పుకొన్న చిరంజీవి 'ఆదిత్య 369' సినిమా యాడ్స్‌లో నటించారు. ఈ యాడ్స్ దూరదర్శన్‌లో ప్రసారం అయి ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి తోడ్పడ్డాయి. బాలకృష్ణ నటన, ఇళయరాజా సంగీతం, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వ ప్రతిభ, చిరు ప్రచారం సినిమాకు భారీ విజయాన్ని అందించాయి.




# పుష్ప-2 ఓటీటీ హక్కుల కోసం కళ్లు చెదిరే ధర!

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'పుష్ప 2' మూవీ ఓటీటీ హక్కులకు భారీ డిమాండ్ కనబడుతోంది. టాప్ ఓటీటీ ప్లాట్ ఫారం నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఇప్పటి వరకూ ఏ భారతీయ మూవీకి వెచ్చించనంత పెట్టి మరీ పుష్ప 2 హక్కులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. సుమారు 275 కోట్లకు ఓటీటీ రైట్స్ నెట్‌ఫ్లిక్స్ సంస్థ కొనుగోలు చేసినట్టు సమాచారం. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో ఈ సినిమా హక్కులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇక హిందీ వెర్షన్ హక్కులను అనిల్ తడాని రూ.200 కోట్లతో కొనుగోలు చేశారట. అది కూడా అడ్వాన్స్ బేసిస్ మీద. అంతే కాకుండా మ్యూజిక్ కూడా భారీ రేటు పలికింది. టీ సిరీస్ సంస్థ ఈ మూవీకి సంబంధించిన మ్యూజిక్ హక్కుల కోసం రూ.60 కోట్లు ఖర్చు పెట్టినట్టు చెబుతున్నారు. ఇది కూడా ఒక రికార్డేనని అంటున్నారు. మొత్తంగా చూసుకుంటే, రిలీజ్ కి ముందే నాన్ థియేట్రికల్, థియేట్రికల్ రూపంలో రూ.1000 కోట్ల బిజినెస్ జరిగిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటి వరకూ భారత సినీ చరిత్రలోనే ఈ బిజినెస్ అత్యధికమని అంటున్నారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613